# బండపాటు

జనం మూగేశారు. గొడవ పెద్దదవు తుంది. కొండలచుట్టూ రాళ్ళ కొడుతున్న చప్పుళ్లు ఆగిపోయాయి. ఎక్కడపని అక్కడ ఆపేసి అంతా గుమి గూడి పోతున్నారు.

శవాన్ని గుడిసెకు చేర్చడమైంది. తరవాత తతంగమంతా తొందర తొం రగా అయిపోతున్నాది.

"నానే పెర్లోపడ్డం దేముడో!" అ పార్వతిఒకతేఏడుపుఏడుస్తున్నాది. చచ్చి వాడి పెళ్లాం పార్వతి సర్వసన్నద్ధ అయిపోయింది. అప్పుడు దిగిపడ్డా నాగన్న. అంతవరకూ కనబడనివాడ అప్పుడు ఊడిపడ్డాడు.

"పనిచేస్తూ సచ్చాడు! పని సేయిం వోణ్ణి నిలదీసి అడగొద్దా?" అని ప్రశ్ని చాడు నాగన్న. కాస్త నోరున్నవా నాగన్న.

"రెడ్డొచ్చాడురా మొదలెట్టం మళ్లా" అన్నాడు గుంపులోంచి వొకడు.

"సచ్చినాడు నెగుస్తాడా? బేగి కా యండి" అన్నాడు మేస్త్రి సత్యం. సైకి మీద జారబడి నిలబడి పనంతా చ చకాచేయించేస్తున్నాడు. మేస్త్రి మేసిన ఉంది.

"నామాట యినిపించుకున్నావా అని రొకాయించి అడిగాడు కా నోరున్న నాగన్న.

"రామిగాణ్ణి కంట్రాక్టరు సంపి డురా? బండ దొర్లుకొచ్చింది. ఆడిబు బద్దలైంది. సావు అనాగుంది, సచ్చా అన్నాడు మేస్త్రీ సత్యం.

ముందురోజు సాయంత్రం కొం మీద చాలాచోట్ల బ్లాస్టుచేశారు. లైన బండలన్నీ కిందికి జార్చేశా మర్నాడు పొద్దున్న కొండొడ్డున అం రాళ్లు కొట్టుకుంటున్నారు. కొండమీ చిన్న బండరాయి పట్టుతప్పి జారిపడ్డా ఇసక్కొడి రాయి. గుదిపెట్టి రామిగ నెత్తిమీద పడ్డాది. బండా ముక్క ముక్కలైపోయింది. రామిగాడి బుర్రా ముక్కముక్కలైపోయింది. ఆరని చచ్చి కూలిపోయాడు. వాడి పుణికెలోంచి కొబ్బరిపువ్వులాగ మెదడు బైటకొచ్చే సింది. మోచెయ్యి తెగిపోయి రెండు గజాల అవతల ఎగిరిపడ్డాది. తెల్లగా రెండెముకలు బైటకొచ్చి వాటిచివర ఐదువేళ్లతో చెయ్యి చెయ్యిలాగే ఉంది.

"నానే సెర్లోపడ్డం దేముడో!" అని ఏడుస్తున్నాది పార్వతి. దానివెనక ఏడవ డానికెవరూ లేరు. ఏకాకిగా కాకిలా గోలపెడుతున్నాది.

"దానేడుపు యింటున్నావా? దాని గతేంగాను?" అనడిగాడు. కాస్త నోరున్న నాగన్న.

## చాగంటి సోమయాజులు

"ఒరే నీకు నోరుందిరా! బుర్రమాత్రం నేదు!" అన్నాడు మేస్త్రీ.

"కంట్రాక్టరుని ఇంకెప్పుడడుగు తావు?"

"అవన్నీ అయినాయిరా. నెగు నెగు. పొద్దు నేచిపోతోంది" అన్నాడు మేస్త్రీ సత్యం.

"కంట్రాక్టరు డోలు చింమతా నన్నాడు సత్తెం" అన్నాడు వెంటవున్న వో పనివాడు.

"వొదుల్తామురా? ఎర్రప్పా?" అన్నాడు మేస్త్రీ.

"పాకలో ఉంది బేగెళ్లు" అన్నాడు మరోపనివాడు. పాకనగా నే పరిగెట్టేడు నాగన్న. మాటలకైతే కాస్త నోరుంది కాని నాగన్నకి సారాకయితే పెద్ద పులంత నోరుంది. పాకనిండా జనమే. ఎవడిపట్టుకొద్దీ వాడు పట్టేస్తున్నాడు.

గుడిసెలమద్యా రోడ్డుమీద జనం యీనేశారు. రోడ్డుమీద టీ కొట్లలో పాలైపోయి టీ ఎవరిదగ్గరా లేదనేశారు.

మేస్త్రీ నిముషాలమీద ఏర్పాట్లు చేశాడు. అన్నీ సిద్ధంగా వున్నాయి. మరిచిపోయిందొకటీ లేదు. పాడిమీదికి శవాన్ని ఈడ్చేశారు. డప్పులు బజాయించడం మొదలెట్టేరు. జోళ్ల ధణు లెగర గొడుతున్నారు. నలుగురూ నాలుకొమ్ములూ కాసేశారు. శవంముందు ఏభై మంది తాళాలుమోగిస్తు భజన అందు కున్నారు. శవం రోడ్డెక్కింది. అందరికీ జోరెక్కింది.

"నానే సెర్లోపడ్డం దేముడో!" పార్వతి యేడుస్తూ వెంటబడ్డాది. నలుగు రాడవాళ్లు పట్టుకుని గుడిసెలోకి లాక్కుపోయారు.

"ఎంత ఘోరమైపోయింది!" అన్నాడొకడు.

"కొత్తేటిరా?" అన్నాడు ఇంకొకడు.

కొత్తేంకాదు. సామాన్యంగా కొండలంతటా ఉంటున్నదే ఈ చావులు. ఒక్క ఈ కొండే సంవత్సరానికి ఐదారుగుర్ని బలి పుచ్చుకుంటున్నాది. బండలపాటు బండగా చేస్తారు. బండపాటుకి చచ్చేవాడు చస్తాడు" ఆ పూట రామిగాడొక్కడే ఉన్నాడా? వాడిపక్క పాతిక ముప్పై మంది పనివాళ్లు ఆడా మొగా ఉన్నారు. వాడి బుర్రమీదే ఎందుకు పడాలి? చావుంది చచ్చాడు. పడవలసి ఉంది పడ్డాది. జాగ్రత్తలు తీసుకోడానికి ప్రభుత్వం కొండలమీది కొస్తుందా?

"భద్రంగా ఉండు పార్వతీ. ఏడవకు తల్లీ." అంటూ మేస్త్రీ సత్యం జాగ్రత్త చెప్పేడు.

"తెలుసు సత్తెం. సూస్తాములే" అన్నాది కనిపెడుతున్న కనకమ్మ.

తాపీగా సత్యం చుట్టుముట్టించాడు. వా గుండెలమీది బరువుకాస్త తగ్గింది. శవ వందగజాలు వెళ్ళిపోయింది. వెం వెళ్లారు వెయ్యిమంది.

"డబ్బే కనకమ్మా! డబ్బుపో డబ్బు రాదు." అన్నాడు సత్యం. రా

గాడు చచ్చేడనగానే పదిమందిని వెంట పెట్టుకుని సైకిళ్ల మీద కంట్రాక్టరు దగ్గరకి పరిగెట్టేడు సత్యం. కంట్రాక్టరుని మామ్మూలుగా బెదరించలేదు. రాము గాడు చావుకి కంట్రాక్టరే కారణం. బ్లాసుచేసే పద్ధతి ఏమీ సవ్యంగా లేదు. కంట్రాక్టరు ఏ జాగ్రత్తా తీసుకోవడం లేదు. కంట్రాక్టరు కంగారుపడలేదు. సత్యాన్ని పట్టుకున్నాడు– సాఫీగా పని చేయించమన్నాడు.

సత్యం తిరిగొచ్చి పార్వతికి మూడు వందల రూపాయలు మూడంటే మూడు నోట్లు తెచ్చి, గుడిసెలోకి తీసికెల్లి ఇచ్చేశాడు. పదిమందిలో ఆడవలసిన మాట పదిమందిలో ఆడాలి. పార్వత కొంగుకి గట్టిగా ముడివేయించి, బొడ్డులోకి దోపించాడు. సత్యానికి కంట్రాక్టరు ఎంత ఇచ్చాడో ఎవరికీ తెలియదు. దహనానికెంతో, తాగుడుకెంతో వివరాలు తెలియవు. మేసే ఉంటాడు మేస్త్రీ. మేసినా పార్వతికి ఘనంగానే ముట్టచెప్పించాడు. వెనక వుప్పర రాముడు చచ్చినప్పుడు ఈ కంట్రాక్టరే ఏభై రూపాయలు పెళ్లాం చేతిలోపెట్టి మెల్లగా జారిపోయాడు. అటువంటిద్ది సత్యం మూడు వందలు ఇప్పించాడు. అందుకే పార్వతిని భద్రంగా ఉండమన్నాడు.

"ఎదకడబ్బు! డబ్బుపోతే డబ్బొస్తాది. మనిషిపోతే మనిషి వస్తాడా?" అన్నాది కనకమ్మ.

"డబ్బుపోతే డబ్బురాదు. పద్దపాటుంతా పొట్టకి సాలదు. కొండంతా పిండి చేసినా మూడొందలు కళ్ళసూడవు. మొగుడుపోతే మరో మొగుడు వొస్తాడు!" అన్నాడు మేస్త్రీ సత్యం.

"నీ ఉమ్మడ ఎంతమాఉన్నావు!" అన్నాది కనకమ్మ.

"నే నన్నది నిజం! డబ్బుపోతే డబ్బు రాదు. వొయిసులో ఉంది. మరో మొగుడొస్తాడు"

"నిజఁవే! కాని నువ్విప్పుడందం బాగానేదు"

"నువ్వూ నేనూ అనుకోడానికేం?"

"పార్వతితోటీ అంటావు. ఇప్పుడు మన గుండెకాయలు – నీదే కాదులే – అందరివీ అనాగ పనిచేస్తున్నాయి."

"నాలుగు పొద్దులు పోతే నువ్వే అంటావు. కుర్రాడు బుద్ధిమంతుడు. బుద్ధిగా పెళ్లాడు పార్వతీ అని"

"నిజఁవే! నోకములాగుంది. మన మెప్పరమూ సెప్పక్కర్లేదు. అదే కట్టు



కుంటుంది. సచ్చినాడుకాక దానికి మ
మొగుడు ఉండనే ఉన్నాడు!" అన్నా
కనిపెడుతున్న కనకమ్మ.

"నన్నన్నావు!నువ్వెంతమాటన్నావో

"ఉన్నమాటనేశాను!"

"దాన్ననకు. నీ మాటోటి సెప్పు నువ్వేటి సేసినావు?"

"సెయ్యవులిసిందే సేసినాను. అంద సెయ్యమనే సెపతాను" అన్నాది దైర్యం కనకమ్మ. ఇద్దరు పిల్లల తల్లి అయిన కనకమ్మ మొగుడు చచ్చిపోయాడ పిల్లల్ని తల్లి కప్పచెప్పి మారుమ వొచ్చింది.

శవం వెళ్లిపోగానే జనం చప్పబ పోయారు. సత్యం సైకిలెక్కి వెం వెళ్లాడు.

అప్పుడు పాకలోంచి బైటపడ్డాడ ముసిలాడు. పీకమొయ్యా తాగేశాడు.

"సత్తెం ఈ సావుకి మాభాగా సే నాడు!" అని చేటంత మొహంతో మెచ కున్నాడు.

"నోరు మూసుకో ముసింాడా! స నాడు కుర్రాడని యేడుపుకాదు! మొయ్యా పొశారని సంబరం!" అన్నా యిల్లాలు.

"నానే సెర్లోపడ్డం బాబో!" అంటు గుడిసెలో పార్వతి యేడుస్తున్నా గుడిసెనిండా గుడిసెచుట్టూగుమిగూడా ఆడవాళ్లు.

మధ్యాహ్నం పన్నెండుకి అంతా చ బడిపొయింది. కష్టాని కష్టాలకి అ చెప్పి వాళ్లు కదిగేసుకొన్నారు.

రోజంతా తందనాలాడుతు పను మానుకొన్నారు.

వారం తిరక్కుండాదిగిపడ్డాది చచ్చి వాడి తల్లి చామాలు. చామాలు కొ కుని చూసి "ఐదారేళ్లయి పోయింది. ఒక్కనాడు కొడుకునీ కోడల్నీ చామా సుఖంగాబతకనిచ్చిందికాదు. దాని పో పడలేక రామిగాడు పార్వతిని వెం బెట్టుకుని కొండల మధ్య రాళ్లు కొ కుంటూ బతికాడు. గుడిసెలు చేరగా గుండె బాదుకుంటూ చామాలు ఏడు మొదలెట్టింది.

"వొచ్చినావా చామాలూ! ఇక్క నీ ఏడుపు ఇనే వోళ్లెవరు?" అన్నాది కనిపెడుతున్న కనకమ్మ.

"కోడలునేదా తల్లే" అని రాగంతో ఏడుస్తున్నాది.

"పనిలోకి పోయింది."

"శాబాసు! పనిలోకి పోయిందా? ఎంత ఘోరం!" అన్నాది చామాలు.

"దాని కష్టానికున్నారా? సుఖానికున్నారా? ఒక్కత్తి గుడిసెలో ఉంటే పిచ్చెత్తిపోదా? మావే పనిలోకి ఈడ్చుకెళ్లాము. నాల్గు రాళ్లువస్తాయి." అన్నాది కనకమ్మ.

"మీరంతా గడుసోళ్లమ్మా! మామ సత్తెకాలపోళ్లం" అన్నది చామాలు. పనిలోంచి తిరిగొచ్చిన పార్వతికి అత్త మొహం కనబడ్డాది.

"నానేసెర్లో పడ్డం అత్తో" అంటూ ఏడుపు మొదలెట్టింది. వరసలు వరసలు కట్టి ఏడవడం చాతకాలేదు. ఎప్పుడూ ఒకే ఏడుపు ఏడుస్తున్నాది.

"నానే బండలోపడ్డం కోడలో" అంటూ అత్త లంఘించుకొంది. పుట్టిన దగ్గరనుంచి రామిగాడు పెద్దవాడయ్యే వరకూ వాడి కబుర్లెన్నో ఏడుపుతో మిలాయించి చెప్పింది.

"అమ్మా మేస్త్రీ సత్తెంనేడా?" అని ఆఖరికి అడిగింది.

"ఆ కంట్రాక్టరుని అడిగినారా?" అని అడిగింది. అన్నీ తెలుసుకొనే వచ్చింది. అక్షరాలా మూడు వందలు కోడలికి ముట్టాయని స్పష్టంగా తెలుసుకొన్నాకే బయల్దేరి వచ్చింది.

"ఆళ్లనడగడాని కొచ్చినావా?" అన్నాది కనిపెడుతున్న కనకమ్మ.

"కొడుకుపోనాడు" పోనాడనే అడగ డానికొచ్చినాను" అనిఏడ్చిందిచామాలు.

"కొడుకుండగా వోపాలీవొచ్చినావు కావేమి?" అడిగింది కనకమ్మ.

"అడుగుతారమ్మా! అడుగునున్నవి కనబడవు. కడుపుకాలి ఏడుస్తున్నాను తల్లీ. మేస్త్రీ సత్తెంనేడా? మేస్త్రీ సత్తెం నూడ్డా?" అని యేడ్చింది చామాలు.

మేస్త్రీ సత్యం వచ్చాడు.

"నీకోసమే సూస్తున్నాను సత్తెం. అందరికీ మొనగాడివి వున్నావనే వొచ్చినాను సత్తెం" అని యేడ్చింది చామాలు.

"యేటే చామాలు గోల?" అన్నాడు సైకిలు దిగి సత్యం.

"డబ్బు! నువ్వు సెప్పినావు కదా డబ్బు! డబ్బుకొచ్చింది చామాలు" అన్నాది కనిపెడుతున్న కనకమ్మ.

"నానే సెర్లోపడ్డం తల్లో" అని యేడుస్తున్నాది పార్వతి.

"నానెంత గోలపెట్టినా ఎవ్వరూ ఒక్కమాటునరు! నువ్వు నాయం సెపతావని వొచ్చినాను" అన్నాదిచామాలు.

"నాను నీకేటి సెయ్యగలను, చామాలూ?" అని ప్రశ్నించాడు సత్యం.



"కంట్రాక్టు రిచ్చింది. అందులో అందులోనే తల్లి కింత అనోద్దా?" అ ప్రశ్నించింది చామాలు.

"అందుకా వొచ్చినావు చామాలూ! కోడల్ని తీసికెళతావనుకొన్నాను నాయం సెప్పమన్నావా? కొడుకు సచి పోయినాడా? ఆది పెళ్లాం పార్వతికి మీరుండే యింట్లో వాటా వొస్తుంది. మీ కొంపలో కుండా మలకా ఏటుంతే ఆట్లో నీ కోడలికి వాటా వొస్తుంది. తెలిసిందా? ఇక్కడ నీకొచ్చేది నెత్తికి సేతులే!" అన్నాడు మేస్త్రీ సత్యం.

సత్యం కొంత సత్యమే పలుకుతూ ఉంటాడు.

"నాయ మెక్కడుంది? కట్టుకున్న దానికి సెప్పినారు. కనుకున్న దానికి సెప్పినారు కారు. మా కొంత కూడా కోడలి కివ్వాలట! నాయమెక్కడుంది?" అంటూ నిజంగా నెత్తిమీద చేతులు పెట్టుకుని ఎవ్వరి మొహం చూడకుండా రోడ్డుకి వెళిపోయింది.

"కనకమ్మా సూసినావా తల్లిని! డబ్బే డబ్బు!" అన్నాడు మేస్త్రీ సత్యం.

"చామాలు ఎంటుపెట్టేసినావుగాని నాదో సిన్నమాటుంది" అన్నాది కనకమ్మ.

"సెప్పు"

"ఇనాగా మెల్లిగా సెప్పాలి." అని మెల్లిగా రహస్యంగా అడిగింది కనకమ్మ.

"నా కోక కొనవా?" అని!

నీ కెందుకో కోక?"

"రెండొందలు నీకు ముట్టినాయికదా! నాకు కోకొక్కను" అన్నాది కనిపెడుతున్న కనకమ్మ.

"నానుపడ్డ పాటో? అందరినోర్లు నొక్కి పని గప్‌చిప్‌గా చేయించాను." అన్నాడు సత్యం.

"అందరి ఆడాళ్ల నోర్లూనొక్కి వెనక సాయం నీకు నానూ సేశాను"

"చేసినావు నిజవే. కొనుక్కోకోక. ఇస్తాను" అన్నాడు సత్యం.

"సూడు ఎంత ఘోరమో?"

"ఘోరమే! రామిగాడు. చస్తే నాకు రెండొందలూ నీకోకోక వొచ్చినాయి"

"అదికాదురా ఘోరం. పార్వతికి మరోమొగుడున్నాడనిచెప్పినాను. కానా? ఆడు మొన్న రేత్రే దాని గుడిసె చేరుకున్నాడు!"

"నిజంగా?"

"నిజం"

"ఘోరమే! కాని నాను సెప్పినట్టే ఐంది."

"నువ్వు సెప్పినట్టే ఐంది. అంతేనా? ఆడు పాలెంలో గేదెని బేరమాడుతున్నాడు?" అన్నాది కనిపెడుతున్న కనకమ్మ.

●●●




మీ చర్మాన్ని పుష్పదళం లా గ
మెత్తగా, మృదువుగా యౌవనంగా
వుంచుకోండి...

ఇందుకు మీ చర్మమందలి స్వాభావిక తేమను పి... నిలబెట్టుకోవాలి. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్‌లోగల ఒక ప్రత్యేకమైన పద...ు 'హ్యూమెక్టెంట్' చర్మపు తేమను నిలబెట్టి మీ చర్మాన్ని దుమ్ము, వాతావర...ునుండి రక్షిస్తుంది. తేలికైన, మంచువంటి పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మిమ...ి సొగసుగా కనబ డేటట్టు వుంచి మీ చర్మాన్ని ఎల్లప్పుడు అందంగా, మ...ృవుగా, యౌవనంగా వుంచుతుంది. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మాత్రమే ...రాసుకొంటే మీ ముఖము సహజ మనోహరత్వముతో వుంటుంది. లేకపోతే అ...రాసుకొన్న తరువాత పౌడర్ అద్దుకోవచ్చును. అప్పుడు పౌడర్ గంటల కొల...ఒక రీతిగా అంటుకొని వుంటుంది. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్:ప్రపంచమంతటా ...దకత్తెలు వాడే క్రీమ్!




పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ పౌడర్ అద్దుకొనుటకు ఉత్తమమైనది
చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)